ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -43 పేజీలు - 08 వెల - 06/-
ఆదివారం 25 మే 2025

# వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్ర లక్ష్యం

- వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్ర సాధించే లక్ష్యం
- అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి
- 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు
- డిజిటల్ గవర్నెన్స్‌లో గూగుల్,ఎఐ టెక్నాలజీలను వినియోగం
- నీతి ఆయోగ్ సమావేశంలో ప్రజెంటేషన్‌తో వివరించిన సిఎం చంద్రబాబు



**న్యూఢిల్లీ,మే 24, (రిపబ్లిక్ న్యూస్):** ఎపిని అభివృద్ధి పథంలో ముందు నిలిపేలా...2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాం ధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుం టున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై నివేదిక ఇచ్చారు. పహల్గాం మిగతాది 2లో...

# కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి

- మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి
- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ
- సిఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు

**న్యూఢిల్లీ,మే 24, (రిపబ్లిక్ న్యూస్):** కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యాన్ని అయినా సాధించ వచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు అని చెప్పినట్లు- నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడించింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడించారు. ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి




రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు.ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్‌కి సంబంధించిమిగతాది 2లో...



# ఘాట్ రోడ్డులో ఘోర ప్రమాదం

- లారీ,కారు ఢీకొని నలుగురు మృతి

**కడఎమే 24, (రిపబ్లిక్ న్యూస్):** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.మిగతా 2లో...

# కేరళను తాకిన రుతుపవనాలు

- 16 ఏళ్ల తరవాత ముందే వచ్చేసిన నైరుతి
- రెండురోజుల్లో ఎపిలోకి ప్రవేశించే అవకాశం



**తిరువనంతపురం,మే 24, (రిపబ్లిక్ న్యూస్):** నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకా యి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరి సారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశిం చాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతు పవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతు పవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడా ది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివారం ఉదయం నైరుతి రుతుపవనాలు

మిగతాది 2లో...

# ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

- గత ప్రభుత్వం ఛీత్కారాలను అప్పుడే మరిచారా
- సినీ పరిశ్రమ తీరుపై డిప్యూటి సిఎం పవన్ ప్రశ్నలు

**అమరావతి,మే 24, (రిపబ్లిక్ న్యూస్):** తెలుగు చిత్ర పరిశ్రమపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయం సంచలన ప్రకటన విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా.. తెలుగు సినిమా సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారా అని పవన్ పేషీ ప్రశ్నించింది. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఛీత్కరించిన తీరును గుర్తు చేసింది. ఇకపై ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవని, సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని స్పష్టం చేసింది.



కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుంది. ఏపీలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని.. మిగతాది 2లో...

# మరోమారు దేశంలో కరోనా డేంజర్ బెల్స్

- పలు రాష్ట్రాల్లో నమోదవుతున్న కేసులు



**న్యూఢిల్లీ,మే 24, (రిపబ్లిక్ న్యూస్):** కరోనా వైరస్ పూర్తిగా తుడిచి పెట్టుకు పోయిందన్న తరుణంలో మరోసారి పంజా విసురుతోంది. తాజాగా దేశం లోని పలు రాష్ట్రాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతా ల్లో వైరస్ కేసులు వెలుగు చూస్తున్నాయి. ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులను గుర్తిస్తున్నారు. మూడేళ్లలో తొలిసారి ఢిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాంతో అన్ని ప్రభుత్వా లు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తు న్నామని తెలిపింది.

ఢిల్లీలో కేసులతో అక్కడి భాజపా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్స్, వ్యాక్సిన్ల లభ్యత సరిచూసుకోవాలని సూచించి ంది. వివిధ రకాల శ్వాసకోశ వైరస్ కేసుల వివరాలను పొందుపర్చాలని ఆదేశించింది.మిగతా2లో...



# మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి

- కుమారస్వామికి సిఎం రేవంత్ వినతి

**/న్యూఢిల్లీ,మే 24, (రిపబ్లిక్ న్యూస్):** :హైదరాబాద్‌కు మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఇటీ-వల హైదరాబాద్‌కు 2000 ఈవీ బస్సులుమిగతాది 2లో...

# మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం



## కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కెటిఆర్

- పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు
- అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
- మా పార్టీలోనూ రేవంత్ కోవర్టులు ఉంటే ఉండొచ్చు

**హైదరాబాద్,మే 24, (రిపబ్లిక్ న్యూస్):** పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులుమిగతాది 2లో...

## ఘాట్ రోడ్డులో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)



గువ్వలచెరువు ఘాట్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై పడడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారుపై పడ్డ లారీని తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇంకా వాహనంలో ఎవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెద్ద శబ్ధంతో ప్రమాదం జరగడంతో స్థానికులు గమనించి వాహనాల వద్దకు పరుగులు తీశారు. అలాగే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీ ఢీకొనడంతో కారులో ఉన్నవారు అందులోకి చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, స్థానికులు కలిసి వారిని కారులో నుంచి బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులు బద్వేల్ ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. బెంగళూరు నుంచి కారులో బద్వేల్‌కు వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు- వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటు-ంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు- స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ దిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళ్లు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, దిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్‌అన్నారు.

## మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారని, ప్రస్తుత నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని పీఎం-ఈ డ్రైవ్ పథకం కింద అదనంగా 800 బస్సులు కేటాయించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు బస్సు నిర్వహణ చూసేలా హైబ్రిడ్ జీసీసీ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. తెలంగాణ ఆర్టీసీ డీజిల్ బస్సుకు రెట్రోఫి-÷-టటె-డ్ చేపట్టగా అది సఫలమైందని, ఆ బస్సు నగరంలో రాకపోకలు సాగిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు రెట్రో ఫిట్‌మెంట్ అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రదాడిని ఖండిస్తూ.. ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసిస్తూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అంశాలను తన ప్రజంటేషన్‌లో ప్రస్తావించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజంటేషన్‌లో చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను తీర్చిదిద్దనున్నట్లు సీఎం వెల్లడించారు. విశాఖకు గ్లోబల్ హంగులు అద్దేలా నాలుగు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించారు. విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా గూగుల్,ఎఐ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్టు స్పష్టం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం కొనసాగుతోంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా అన్ని రాష్ట్రాల సీఎంలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. నీతి ఆయోగ్ సమావేశానికి హాజరైన గవర్నర్‌లు, సీఎంతో ప్రధాని మాట్లాడారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివేదిక ఇచ్చారు.దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే వివిధ అంశాలను తన ప్రజెంటేషన్‌లో చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజెంటేషన్‌లో ఏపీ సీఎం ప్రస్తావించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ఏపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు చంద్రబాబు వివరించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్టు- ప్రజెంటేషన్‌లో వివరించారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో తెలిపారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఒప్పందం.. కర్నూలులో డ్రోన్ సిటీ- ప్లాన్లను ప్రజెంటేషన్‌లో ప్రత్యేకంగా వివరించారు. స్థానిక ఎన్నికల్లో ఇద్దరు బిడ్డల నిబంధన రద్దు చేసినట్టు ప్రజెంటేషన్‌లో సీఎం వివరించారు. మాతృత్వ సెలవులను 180 రోజులకు పెంచినట్టు- సీఎం వెల్లడించారు. ప్రతి జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు, రాష్ట్ర పురోగతిని కొలిచేందుకు 523 కీలక సూచికలు సిద్ధం చేశామన్నారు. ప్రతి కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రభుత్వ విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్‌ఎంఈ పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్ పార్క్‌కు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. 2029 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. పీ4 మోడల్ ద్వారా బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సహాయం చేస్తున్నామని.. అర్బన్ రూరల్ సినర్జీ మోడల్ లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తన ప్రజెంటేషన్‌లో సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. సీఎం ప్రజెంటేషన్‌లో వివిధ అంశాలు వికసిత్ భారత్‌కు ఉపయోగపడేలా ఉన్నాయని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఏపీ ప్రతిపాదనలను పరిశీలించాలని ప్రధాని సూచించారు. చంద్రబాబు ప్రజెంటేషన్‌కు సమావేశంలో పెద్ద ఎత్తున ప్రశంసలు వెల్లువెత్తాయి.

## కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ- తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీ-వలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు- అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు- పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

## మరోమారు దేశంలో కరోనా డేంజర్ బెల్స్

(మొదటి పేజీ తరువాయి)

వైరస్ వేరియంట్లలో కలిగే మార్పులు ప్రస్తుత వ్యాప్తికి సంబంధం ఉందని, దీంతోపాటు- ఇమ్యూనిటీ- తగ్గడం కూడా మరో కారణంగా పేర్కొంది. కొవిడ్ కొత్త వేరియంట్లు భారత్‌లో గుర్తించినట్లు- ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం వెల్లడించింది. ఎన్‌బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్‌లో బయట పడగా.. ఎల్‌ఎఫ్.7కు సంబంధించి నాలుగు కేసులు మేలో గుర్తించినట్లు తెలిపింది. అవి తమిళనాడు, గుజరాత్‌లో నమోదయ్యాయి. ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు- చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు.అయితే, ప్రస్తుతం ఆసియా దేశాల్లో కొవిడ్ వ్యాప్తికి కారణంగా భావిస్తున్న జేఎన్.1 రకం ఆందోళన కలిగించే రకం కాదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇదివరకే స్పష్టం చేసింది.

## మన సంప్రదాయంలో యోగా ముఖ్యం

### హోం మంత్రి వంగలపూడి అనిత

**విశాఖపట్నంమే 24, (రిపబ్లిక్ న్యూస్):** భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా అని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. యోగా ఆరోగ్యానికి అవసరమని అన్నారు. నిత్యం యోగాతో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహకంలో భాగంగా విశాఖలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్రలో మంత్రులు డీబీవీ స్వామి, అనిత పాల్గొన్నారు. విశాఖ బీచ్ రోడ్‌లో యోగాసనాలు వేశారు. అనంతరం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. 11వ యోగా దినోత్సవం విశాఖలో నిర్వహించనుండటం అదృష్టం అన్నారు. దీనికి ప్రధాని రావడం మరింత సుదినమని అన్నారు. రోజూ గంట ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటాం. వచ్చే నెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతారని మంత్రి అనిత తెలిపారు. ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. అందరిలో ఆరోగ్య భద్రత పెరిగిందని, ప్రస్తుతం పాత తరం ఆహారపు అలవాట్ల వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## భూమి వివాదంలో వృద్ధుడిపై దాడి





**చిత్తూరు జిల్లా శాంతిపురం ,24 మే ( రిపబ్లిక్ న్యూస్ ):**

చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం రాళ్ళబుదుగురు పంచాయతీకి చెందిన రామగానిపల్లి నివాసము ఉన్నటువంటి,కోటపల్లి నేతప్ప అనువృద్ధుడిపై అదే గ్రామ చెందినటువంటి వెంకటేష్ కుమారులు శివకుమార్ సుబ్రహ్మణ్యం అతని కుటుంబ సభ్యులు వృద్ధుడైనటువంటి నేతపను దుర్బ్రసలాడుతూ వృద్ధుడు అని కూడా చూడకుండా తనపై దాడి చేసి రక్తం వచ్చేలా గాయపరిచారని, వృద్ధుడు అయినటువంటి నేతప చికిత్స నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స తీసుకుంటున్నాడు. ఈ విషయంపై సదరు కుటుంబ సభ్యులు వెంకటేష్ కుమారులు తమపై అనేకసార్లు ఇదేవిధంగా తమ పొలంలో గట్టు విషయమై కావాలనే తమపై దాడి చేస్తున్నారని ఈ విషయాన్ని పలుమార్లు ఊరు పెద్దలకు చెప్పి వారిని మందలించిన వారిలో ఎలాంటి మార్పులు రాలేదు. నిన్నటి దినం అనగా శుక్రవారం మా పొలంలో మేము చదును చేస్తుండగా వెంకటేష్ అతని కుమారులు మరియు వారి కుటుంబ సభ్యులు మమ్మల్ని అసభ్యకరమైనటువంటి పదజాలంతో దుష్మలాడుతూ మాపై దాడి చేసి ఉన్నారని, ఈ విషయంపై రాళ్ళబుదుగురు పోలీస్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని, బాధితులైనటువంటి నేతప్ప కుటుంబ సభ్యులు తెలియపరిచారు

## ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

(మొదటి పేజీ తరువాయి)



ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే.. తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏర్పా-టై ఏడాది కావస్తున్నా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాదపూర్వకంగా కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదు. అందరూ కలసి రావాలి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించినా సానుకూలంగా స్పందించలేదు. తెలుగు సినిమా రంగంలోని అగ్ర నటు-లను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఛీత్కరించి.. ఇక్కట్ల పాలు చేసిందో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆరిస్ట్స్ అసోసియేషన్ లాంటి సంఘాలు మరిచి పోయినట్లున్నాయి. రూ.కోట్ల రూపాయల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు-, సృజనాత్మకత ముడిపడిన ఈ వ్యాపారంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదు. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులుపెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా? ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు.అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించింది. వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బందిపడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. తెలుగు సినిమా రంగంవారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి, టిక్కెట్ ధర పెంచమని కోరడం ఎందుకు.. అందరూ కలసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించమని పవన్ కల్యాణ్ గారు సూచించారు. దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేశ్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు అని కూడా చెప్పారు. అయినా ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకి అర్జీలు ఇస్తూ వచ్చారు. సినిమా రంగానికి పరిశ్రమ హోదా ఇచ్చేందుకు ఆలోచనలు చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలుగు సినిమాకి చెందిన కొందరు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌ను కూడా తగిన విధంగానే స్వీకరించాలని నిర్ణయించుకున్నారని పేర్కొంది.

## కేరళను తాకిన రుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి)

కేరళను తాకా యని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తు న్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతు పవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు- ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాల్లో అత్యంత ఆలస్యంగా రుతుపవనాలు 2016లో వచ్చాయి. జూన్ 9న రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. ఇదిలా ఉంటే రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు మరియు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# యోగాతో మానసిక ప్రశాంతత.

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**







**కర్నూలు ప్రతినిధి మే 24:(రిపబ్లిక్ న్యూస్)**
నేటి యాంత్రిక యుగంలో యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు.శనివారం యోగా మాసోత్సవం భాగంగా ఖానా–ఖజానా వద్ద 'స్ట్రీట్ యోగా' కార్యక్రమాన్ని నగరపాలక కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని, అందరూ ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ 'యోగా' పట్ల నేడు ప్రపంచం ఆసక్తి చూపుతుందని పేర్కొన్నారు. యోగా ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటారని, కాబట్టి నగర ప్రజలందరూ యోగాను రోజువారి దినచర్యలో అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఖానా–ఖజానా వద్ద నగరపాలక అధ్వర్యంలో వచ్చే నెల 21 వరకు ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుండి 7 వరకు యోగా ఆసనాలపై శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్, యోగ శిక్షకులు అక్షర, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ట్రైనర్స్ కి రెండు రోజులు ఓరియంటేషన్ ట్రైనింగ్

**256 మంది మాస్టర్ ట్రైనర్స్ కి ఓరియంటేషన్ ట్రైనింగ్. -జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య**









**కర్నూలు ప్రతినిధి మే 24 :-(రిపబ్లిక్ న్యూస్)**
మండల స్థాయిలో యోగా ట్రైనర్స్ కి ట్రైనింగ్ ఇచ్చేందుకు 256 మంది మాస్టర్ ట్రైనర్స్ కి ఓరియంటేషన్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య తెలియజేశారు.
శనివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర –2025, యోగ సాధన మరియు అవగాహన మాసోత్సవం సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ కి ఓరియంటేషన్ ట్రైనింగ్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు రెండు కోట్ల మంది యోగ నేర్చుకొని కార్యక్రమంలో పాల్గొనే విధంగా చైతన్యవంతులు చేయడం కొరకు యోగ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని మండల స్థాయి లోని ట్రైనర్స్ కు ట్రైనింగ్ ఇచ్చేందుకు గాను ఇండోర్ స్టేడియం, అవుట్ డోర్ స్టేడియం నందు 256 మంది మాస్టర్ ట్రైనర్స్ కు రెండు రోజులపాటు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం శనివారం ఉదయం మురళీ దేశాయ్ నేషనల్ యూనిస్టిట్యూట్ ఆఫ్ యోగ వారు ప్రత్యక్ష ప్రసారం ద్వారా మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణను ఇచ్చారు. అనంతరం నైపుణ్యము కలిగిన యోగా గురువుల ద్వార మాస్టర్ ట్రైనర్స్ కు శనివారము మరియు ఆదివారం రెండు రోజులు 5 సెషన్ ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నగరంలోని అవుట్ డోర్ స్టేడియం నందు మాస్టర్ ట్రైనర్స్ కు ఇండోర్ స్టేడియం నందు మహిళా మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మాస్టర్ ట్రైనర్స్ రెండు రోజుల్లో పూర్తిగా యోగా నేర్చుకుని మండల స్థాయిలో గుర్తింపు పొందిన ట్రైనర్స్ కు ఈనెల 27వ తారీకు నుండి 31 వ తారీకు వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మాస్టర్ ట్రైనర్స్ అందరూ యోగాలోని ప్రాణాయణము, యోగా ఆసనాలు చేసేటప్పుడు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు, ప్రెగ్నెన్సీ ఉన్నవారు ఎలాంటి ఆసనాలు వేయవచ్చును, ఎలాంటి ఆసనాలు వేయకూడదు అనే విషయాలను, ఏ ఆసనం వేస్తే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి, అనే విషయాలన్నింటి ని అవగాహన చేసుకుని యోగ నేర్చుకోవాలని అన్నారు, మాస్టర్ ట్రైనర్స్ పదివేల మందికి శిక్షణ ఇచ్చినట్లయితే ఆ పదివేల మంది పదిలక్షల మందికి శిక్షణ ఇస్తారు అని, యోగ క్యాంపియన్ ముందుకు తీసుకొని వెళ్లవలసిన బాధ్యత కూడా మాస్టర్ ట్రైనర్స్ పై ఉందన్నారు, ప్రజలందరూ యోగా నేర్చుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని జాయింట్ కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ శామ్యూల్ పా, సేట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, డి ఎస్ డి ఓ భూపతి రావు, డిఏఓ శ్రీనివాసులు,రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, యోగాచార్యులు ప్రసాద్, మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు**
**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్**





**కర్నూలు ప్రతినిధి మే 24(రిపబ్లిక్ న్యూస్ )**
ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ పేర్కొన్నారు..శనివారం కర్నూలు మండలం మునగాలపాడు గ్రామం బాల సాయిబాబా స్కూల్ పక్కన ఉన్న ఏసీఏ క్రికెట్ గ్రౌండ్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్, విజయవాడ ఎంపీ మరియు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రౌండ్ విస్తీర్ణం ఎంత ఉంది,లెవెలింగ్ పనులు, ఫెన్సింగ్ పనుల పురోగతి గురించి మంత్రి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు..మంచి ఆర్కిటెక్ట్ తో, అవసరమైన సౌకర్యాలతో, మంచి డిజైన్ లతో స్టేడియంను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఏ సి ఏ ప్రతినిధులకు సూచించారు.విజయవాడ ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గ్రౌండ్ ప్రణాళిక ను జూన్ 7 వ తేది నాటికి రూపొందించాలన్నారు...అనంతరం అభివృద్ధి పనులు ప్రారంభించి, త్వరితగతిన గ్రౌండ్ నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ గ్రౌండ్ ను రోవర్ తో సర్వే చేయించి నివేదికను రేపటి లోపు ఇవ్వాలని కలెక్టర్ కర్నూలు మండలం తహశీల్దారు ను ఆదేశించారు..
అనంతరం మంత్రి, కలెక్టర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించారు.. ట్యాంక్ ఎదురుగా ఉన్న భూమిని ఆక్రమణకు గురి కాకుండా చూసుకోవాలని మంత్రి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..ఆ భూమిని ఎకో పార్క్ లా అభివృద్ధి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండుమూడి శ్రీనివాస్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కర్నూల్ ఆర్డీవో సందీప్, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్ బాబు, కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ ,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 24)**
ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఈనెల 27, 28, 29 తేదీలలో మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 24, ( రిపబ్లిక్ న్యూస్)**
కడప జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి విజయవంతం చేసేందుకు కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్ళాలని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో–కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్(బాబి) పేర్కొన్నారు. తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కటకంశెట్టి బాబి మాట్లాడుతూ తెలుగువారి హృదయ స్పందనలోనుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు ఏర్పాటుచేసిన పార్టీని నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమర్దవంతంగా నడిపిస్తున్నారని, అటువంటి తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు కడపలో జరగనున్న నేపథ్యంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్ళి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి వెళ్ళేందుకు తానే స్వయంగా బస్సులు, కడప ప్రాంతంలో వసతులు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. 26వ తేదీ మధ్యాహ్నం 12 గంటల తరువాత కడప వెళ్ళేందుకు బస్సులు ఏర్పాటుచేయడం జరిగిందని, మహానాడు కు వచ్చే వారు 88867 67175 నెంబరుకు ఫోన్ చేసి తమ యొక్క వివరాలు తెలపాలని అన్నారు. కావునా 26వ తేదీన భారీ ర్యాలీగా కాకినాడ రూరల్ నుండి కడపలో జరిగే మహానాడుకు ప్రతిఒక్క తెలుగుదేశం పార్టీ నాయకుడు, కార్యకర్త తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ మండల అధ్యక్షులు రాందేవు సీతయ్య దొర, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, కరప మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాస్, చోడిశెట్టి కృష్ణ, ధవులూరు కృష్ణకాంత్, రాజేష్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ ఉల్లంఘన ల పై ముగ్గురు ఎపిఎస్పీ పోలీసులను సస్పెండ్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 24)**
కర్నూలు ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పోలీసులను క్రమశిక్షణ ఉల్లంఘన ల పై సస్పెండ్ చేస్తున్నట్లు ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. హెడ్ కానిస్టేబుల్ 1003 కె. ఓంకార్ నాయక్‌కానిస్టేబుల్ 1028 బి. రాజశేఖర్‌కానిస్టేబుల్ 1354 ఎస్. కె సిరాజుద్దీన్ ల పై మరియు ఇంచార్జ్ ఆఫీసర్ పై కూడా మోమో జారీ చేస్తున్నట్లు ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్ తెలిపారు.

# ట్రాయ్ కాగ్ మెంబెర్ గా డాక్టర్ బత్తుల సంజీవరాయుడు పునర్నియామకం




**పాములపాడు : మే 24 , రిపబ్లిక్ న్యూస్ :**
టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా డాక్టర్ బత్తుల సంజీవ రాయుడును నియామకం ట్రాయ్ (భారత ప్రభుత్వం ) చేయడం జరిగింది , కాలపరిమితి 2025 నుండి 2027 వరకు రెండు సంవత్సరాలు , మొబైల్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం, వినియోగదారుల సంరక్షణ , ఫిర్యాదులను పరిష్కరించటం , అవాంఛనీయ వ్యాపార కమ్యూనికేషన్స్ మరియు మొబైల్ నెంబర్ పోర్టబులిటీ , మరియు ఇతర అనేక ట్రాయ్ జారీచేసిన ఆదేశాలను వినియోగదారులకు తెలియజేయడం , సేవా ప్రదాతలు అందించే సేవలు వినియోగదారులకు సంతృప్తికరంగా అందేలా చేయడం, సెల్ వినియోగదారులకు చైతన్య సదస్సులు , అవగాహన సమావేశాలు నిర్వహించడం డాక్టర్ బత్తుల సంజీవరాయుడు చేయుచున్నారు , మరొకసారి డాక్టర్ బత్తుల సంజీవరాయుడును ట్రాయ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అవకాశాన్ని కల్పించటం రాష్ట్రంలోని స్వచ్ఛంద సేవా సంస్థలు , యువజన సంఘాలు , మహిళా మండల్లు , ప్రజా సంఘాలు , రాజకీయ నాయకులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో లో పాల్గొన్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్



**కర్నూలు ప్రతినిధి మే 24(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరంలోని ఎస్టీ బీసీ కళాశాల మైదానంలో క్రెడాయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో లో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిల్డర్ లతోపాటు రియల్ ఎస్టేట్ అనుబంధ రంగాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. నగరంలోని ఎస్టిబీసి కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షోలో ఏర్పాటు చేసిన స్టాల్స్ వివరాలను బిల్డర్లు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు వివరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ క్రెడాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాల్స్ యజమానులు తమ స్టాల్స్ వద్దకు ఆయనను సాధారణంగా ఆహ్వానించి శాలువాలు కప్పి సన్మానించారు. అలాగే వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు సిబ్బంది రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ను సన్మానించారు. ఈ సందర్భంగా స్టాల్స్ లో ఏర్పాటు చేసిన నమూనా భవనాలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పరిశీలించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ కర్నూల్ నగరం రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఐకాన్ సిటీగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పరిశ్రమల ఏర్పాటుతోపాటు వివిధ రంగాలకు సంబంధించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారని వివరించారు. అలాగే కర్నూలు నగరంలో కార్పొరేట్ నగరాల స్థాయిలో క్రెడాయి ఆధ్వర్యంలో ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో పేరుతో మెగా ఈవెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ లతోపాటు రియల్ ఎస్టేట్ అనుబంధ రంగాల స్టాల్స్ ,రుణాలు ఇచ్చేందుకు వీలుగా వివిధ బ్యాంకు అధికారులు, సిబ్బంది ఒకే చోట ఉండటం అభినందనీయమని తెలిపారు. కర్నూల్ నగరం రియల్ ఎస్టేట్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కర్నూల్ నగరంలో బిల్డర్లు ఆధునిక హంగులతో కాంప్లెక్సు నిర్మించడం ద్వారా కర్నూల్ నగరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. అలాగే ప్రజలకు నమూనా భవన నమూనాలను చూపించి వారి అభిరుచులకు అనుగుణంగా భవనాలను అన్ని అనుమతులతో, న్యాయబద్ధంగా ప్రాపర్టీని కస్టమర్లకు ఇవ్వడం జరుగుతుందని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తెలిపారు.

## చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సంక్రమణ మరియు అసంక్రమణ వ్యాధులపై అవగాహన



**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 24 మే ( రిపబ్లిక్ న్యూస్ ):** చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఈరోజు చిత్తూరు నగర పరిధిలోని రెడ్డి గుంట నందుగల డిఆర్డిఏ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ నందు ప్రజలకు సంక్రమణ మరియు అసంక్రమణ వ్యాధులపై అవగాహన కల్పించారు. అసంక్రమణ వ్యాధులు అనగా అంటూ లేని వ్యాధులు. వ్యాధి వచ్చిన వారి దగ్గర నుండి ఇతరులకు వ్యాపించదు. వీటిని దీర్ఘకాలిక వ్యాధులు అంటాం. గుండె జబ్బులు, క్యాన్సర్లు, థైరాయిడ్,బి.పి, సుగర్, లివర్ వ్యాధులు, మూత్రపిండాల వ్యాధులు మో "నవి. ఇవి ఒక్కసారి వస్తే జీవితాంతం మందుల వాడాల్సిన పరిస్థితి. అందుకే ప్రభుత్వం వారు ఇంటింటి ఎన్సీడీ ప్రత్యేక సర్వే కార్యక్రమాన్ని 18 సంవత్సరాల పైబడిన వారికి చేయుచున్నది. ఇందులో బిపి షుగర్ క్యాన్సర్లు వంటివి స్క్రీనింగ్ చేసి చికిత్స చేయించి ఫాలోఅప్ చేస్తారు. కావున ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఈ సర్వే కార్యక్రమాన్ని ఉపయోగించుకొని , అవగాహన తోటి ఇతరులకు అవగాహన కల్పించి ,క్యాన్సర్ లేని సమాజ స్థాపనకు మనమందరం కృషి చేద్దామని అవగాహన గావించారు. అలాగే అంటువ్యాధులలో ముఖ్యంగా ఈ సీజన్లో డెంగు, మలేరియా కనిపిస్తుంది. కావున ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సమిష్టిగా తప్పక పాటిస్తే లార్వాలు నశించి డెంగు ప్రబలకుండా ఉంటది. ఆదిశగా అందరూ పయనిద్దామని తెలిపారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత నందు చేతులు సబ్బుతో శుభ్రత భోజనానికి ముందు ,మలవిసర్జన తర్వాత తప్పక పాటించాలి. కరోనా రాకుండా ముందస్తు జాగ్రత్తలు అయినా మాస్క్ తప్పక వేసుకోవాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, శ్రీవాణి,జయరాముడు, రాజేంద్రప్రసాద్, డిఆర్డిఏ సిబ్బంది ,ప్రజలు పాల్గొన్నారు.

## కిర్లంపూడి లో క్రైస్తవల సహాయ మత దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ ప్రతినిధి మే 24,(రిపబ్లిక్ న్యూస్)** కిర్లంపూడి అంబేద్కర్ నగర్ లో నూతనంగా నిర్మించిన క్రైస్తవుల సహాయ మాత దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రైస్తవ సహాయ మాత దేవాలయం నిర్మించడం, క్రైస్తవులందరూ కూర్చుని ప్రార్థించుకోవడానికి ఎంతో అనువుగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, కిర్లంపూడి గ్రామ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, టిడిపి యువ నాయకులు కాళ్ళ వెంకటేష్, సరిసే శివ, యల్లపు చిన్న అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## 26 న సిపిఎం ఆధ్వర్యంలో సమైక్యతా ర్యాలీ

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 24, (రిపబ్లిక్ న్యూస్):** కాకినాడ, మే24బీ దేశ సమైక్యత, సార్వభౌమత్వం వర్ధిల్లాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 26 వ తేదీ సోమవారం సమైక్యతా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు ఒక ప్రకటన లో తెలిపారు. ఉగ్రవాదం, మతోన్మాదాలకు వ్యతిరేకంగా దేశ ప్రజలంతా ఐక్యంగా దేశ సమైక్యత కోసం నిలబడాలని సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మే 20 నుండి 30 వరకు సమైక్యతా యాత్రలు జరుగుతున్నాయని తెలిపారు. దానిలో భాగంగా 26 వ తేదీ సోమవారం ఉదయం 10 గం కు కాకినాడ జిజిహెచ్ ఎదురుగా ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నుండి ఇంద్రపాలెం వంతెన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు జరుగుతున్న సమైక్యతా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ విశిష్టత అని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. సిపిఎం నిర్వహిస్తున్న సమైక్యతా ర్యాలీ జయప్రదం చేయాలని పలివెల వీరబాబు ఒక ప్రకటనలో కోరారు.

## పిఠాపురం పాడా కార్యాలయంలో ఈ నెల 26న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం ..



**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 24, ( రిపబ్లిక్ న్యూస్)** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం ఈ నెల 26 న పిఠాపురం మున్సిపల్ గెస్ట్ హౌస్ వద్ద గల పాడా కార్యాలయంలో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించిన డివిజనల్, మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని పాడా పీడీ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు.

## ఎం. పి. మిథున్ రెడ్డిని కలిసి ysr పార్టీ శ్రేణులు మీద జరుగుతున్న కక్షసాదింపు చర్యల్ని విన్నవించుకున్న కుప్పం కృష్ణ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణమూర్తి



**కుప్పం 24 మే ( రిపబ్లిక్ న్యూస్ ):** ఈ రోజు ఎంపీ మిథున్ రెడిని అతని స్వగృహం పుంగనూరులో కుప్పం నియోజకవర్గ %ysrcp% పార్టీ నాయకులు కుప్పం నియోజకవర్గం ఇన్చార్జి భరత్ మరియు, కృష్ణ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణమోర్తి, రామకుప్పం మండల అధ్యక్షుడు బాబు రెడ్డి కలిసి కుప్పం నియోజక వర్గంలో %ysrcp% శ్రేణులుమీద ప్రస్తుత అధికారంలో ఉంటున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు జరుపుతున్న కక్ష సాధింపు చర్యల మీద విన్నవించుకొన్నారు ఈ సమావేశంలో వీరితో బాటు కుప్పం నియోజక వర్గం %ysrcp% నాయకులు చలపతి,తులసి,మోహన్ నాయక్ సర్పంచ్ శాంతిపురం మండల వైస్ ఎంపీపీ రమేష్ మరియు వన్యకుల క్షత్రియ రాష్ట్ర నాయకులు సుబ్బరాజు మరియు మురుగేష్, భరత్ గారి పిఎ తో బాటు పాల్గొనడం జరిగినది.

# ఇంటింటి చెత్త సేకరణ ప్రతి రోజు ఖచ్చితంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం, మే 24 :** జిల్లాలో ప్రతిచోటా రోజు ఇంటింటి చెత్త సేకరణ ఖచ్చితంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఇంటింటి చెత్త సేకరణపై వెనుకబడిన పంచాయతీ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి హ్యాబిటేషన్లలోనూ ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నుంచి ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ఇంటింటి చెత్త సేకరణ పై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగిందన్నారు. కందుకూరులో ఇంటింటి చెత్త సేకరణ ఎందుకు జరగడం లేదన్నారు. అనంతరం ప్రతి చోట చెత్త సేకరణ పూర్తిగా చేయాలని, అందుకు అవసరమైన క్లాప్ మిత్రలను నియమించుకోవాలన్నారు. వారానికి రెండు సార్లు చెత్త సేకరణ చేస్తున్నారా అని అడగగా అందుకు విడపనకల్లు మండలం గడేకల్లులో చెత్త సేకరణ చేయడం లేదని అధికారులు తెలిపారు. తప్పనిసరిగా చెత్త సేకరణ ప్రతిరోజు చేయాలని, ఇందుకు సంబంధించి 15వ ఫైనాన్స్ నుంచి డబ్బు వస్తోందని చెత్త సేకరకు ఖర్చు పెట్టాలన్నారు. వచ్చేనెల ప్రభుత్వం నుంచి మళ్లీ సర్వే చేయడం జరుగుతుందని, సర్వేలో వెనుకబడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ విజయ్ కుమార్, డిపిఆర్పి అధికారి మాధవి, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంతి ధామమ్ భవన నిర్మాణానికి భూమి పూజ

### ఎంపీ లాడ్స్ నిధులతో మౌలిక వసతుల ఏర్పాటు - ఆరోగ్య రంగ అభివృద్ధి లో జిల్లా మరో మైలురాయి

### ఎంపి అంబికా లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం అర్బన్ మే 24 :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రూ.75 లక్షల ఎంపీ నిధులతో విశ్రాంతి ధామం నిర్మాణానికి శనివారంభూమిపూజ కార్యక్రమం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీ.సీ.వరుణ్ టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ%శొ%గతంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిసి ఆసుపత్రిని సందర్శించానన్నారు. ఆ సందర్భంలో 500 పడకల ఆసుపత్రిలో రోగుల రద్దీ ఎక్కువగా ఉండేదన్నారు. అలాంటి సందర్భాల్లో, రోగుల వెంట వచ్చే సహాయకుల కోసం సరైన విశ్రాంతి ప్రాంతం లేకపోవడంతో వాటిని గమనించి . రోగులు కోసం వచ్చిన సహాయకులు చెట్ల క్రింద ఆసుపత్రి వెలుపలే వారు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు. వారి కోసం ఆసుపత్రి కమిటీ సమావేశంలో ఈ విషయంపై చర్చించి, సహాయకుల కోసం ప్రత్యేకంగా విశ్రాంతి భవనాన్ని నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈనేపథ్యంలో శనివారం ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి రూ.75 లక్షల వ్యయంతో విశ్రాంతి భవనం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టామన్నారు. అనంతరం భవనం మొదటి దశలో పురుషులకు గాను గ్రౌండ్ ఫ్లోర్లో ఒక హాల్ మహిళలకు గాను మరొకటి విడిగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. రోగుల సహాయకులకు అవసరమైన సౌకర్యాలను కల్పించటం మనందరి బాధ్యతన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి ఈ విషయం పై చర్చించామన్నారు. ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించబడుతున్న జిల్లాలో ఇదే మొదటి విశ్రాంతి భవనం. ఇది దేశంలో మోడల్ గా నిలవాలన్నారు..కేంద్ర ప్రభుత్వం దీన్ని చొరవగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి భవనాలను నిర్మించాలని కోరారు. ఈ విశ్రాంతి ధామం ద్వారా ఆసుపత్రికి వచ్చే రోగుల బంధువులు సౌకర్యవంతమైన వసతులు పొందగలుగుతారన్నారు. ఇది జిల్లా ఆరోగ్య రంగ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలవనుందన్నారు. రాష్ట్రంలోనే మూడవ విశ్రాంతి దామమని, రోగుల అటెండర్ల ఇబ్బందులు చూసి వీటిని నిర్మిస్తున్నామని తెలిపారు. మిగిలిన ఆసుపత్రుల్లో కూడా విశ్రాంతి దామం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరుతామన్నారు. విశాఖ, తిరుపతి తర్వాత అనంతలో తల్లిపాల కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, కేంద్ర సహకారంతో ఆసుపత్రుల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ మాట్లాడుతూ... కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రుల్ని మారుస్తున్నామన్నారు. ఎంపీ నిధులతో నిర్మిస్తున్నందుకు ఎంపీ అంబికాకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. 560 పడకల ఆసుపత్రిలో 1,200 మందికి చికిత్సలు అందుతున్నాయని, 2,500 మంది అవుట్ పేషెంట్లు వస్తున్నారని, అందువలన వీటిని 1200 పడకల ఆసుపత్రికి మార్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కోరామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఈ విశ్రాంతి ధామమ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇది పూర్తైన తర్వాత ముంబై తరహాలో డార్మెట్రీ కూడా నిర్మిస్తామన్నారు. నామమాత్రపు ఛార్జీలతో రోగుల అటెండర్లు ఉండేలా చూస్తామని, కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఆర్ఎంఓ హేమలత, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడులో బాల్ బ్యాడ్మింటన్ క్రీడాపోటీలను ప్రారంభించిన

### ప్రభుత్వ టెలిగ్రామ్ అడ్వైజరి కమిటీ మెంబర్ ,టిడిపి యువ నాయకుడు కురువ.రమేష్









**పాములపాడు మే-24 రిపబ్లిక్ న్యూస్:-** మండల కేంద్రమైన పాములపాడులో ఈరోజు బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను ప్రభుత్వ టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్, నందికొట్కూరు నియోజవర్గ టిడిపి యువ నాయకులు కురువ.రమేష్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ నియోజవర్గ యువ నాయకుడు %ఉ% టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ కురువ.రమేష్ కు నిర్వాహకులు శాలువా కప్పి, పూలమాల మెడలో వేసి ఘనంగా సత్కరించి, ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ %ఉ% నియోజవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కురువ.రమేష్ మాట్లాడుతూ "క్రీడలు శారీరక, మానసిక ఆనందాన్ని కలిగించడమే కాకుండా, యువతలో పట్టుదల, సహనాన్ని పెంపొందిస్తాయన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలను అంతరాయాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, ఆటగాళ్లంతా సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అలాగే, "గెలుపు ఓటములను పక్కనపెట్టి, క్రీడాకారులుగా ఆడటం ద్వారా నిజమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని" అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్న దాతలకు, వాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు, అభినందనలు తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొన్న వాళ్లందరికీ అతిధి హొటల్ అధినేత కే.రమేష్ ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. ఈ పోటీలలో ఇప్పటిదాకా 20 టీములు,తమ పేర్లు నమోదు చేసుకొని పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్పాన్సర్స్, అశోక్ కుమార్, రాంబాబు, భవ్య ,వడ్డేమాన్ రాయల్స్ పుల్లయ్య నాయుడు, నీరుకట్టు. దినేష్, ట్రోఫీ దాత పుల్లయ్య, బాల్స్ దాతలు విన్ని, జోషిత ,పెద్దలు యువత శాంతరాజు, రాజశేఖర్, ఏపీ మోడల్ స్కూల్ పి ఈ టి-కే.సాయి కృష్ణ, సోషల్ మీడియా ప్రతినిధులు కలబండి,అంకన్న , కలబండి. మోసే, దక్కా.శ్రీకాంత్, వివిధ ప్రాంతాల నుండి వచ్చి పోటీలలో పాల్గొంటున్న ఆటగాళ్లు అందరు గ్రామస్థులు, యువత భారీగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కల్వ సుజాత పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

## ఫేస్‌బుక్‌లో ప్రధాని పై ఫేక్ ఫోస్ట్ -తాండూరు డీఎస్పీకి పిర్యాదుచేసిన బీజేపీ నాయకులు

**వికారాబాద్ జిల్లా 24 మే (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్ పర్సన్, వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన కల్వ సుజాత పై దేశద్రోహం కేసు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని స్థానిక బీజేపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం వికారాబాద్ జిల్లా తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డికి బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, పటేల్ విజయ్ కుమార్ తదితరులు ఫిర్యాదును అందజేశారు. ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్ పర్సన్ హెూదాలో ఉన్న కల్వ సుజాత ఫేస్ బుక్‌లో తన ఖాతా నుంచి దేశ ప్రధాని నరేంద్ర మోడి పై పెక్ వీడియో ను పెట్టీ ప్రధాని నీ అగౌరవ పరిచేలా చేశారని ఆరోపించారు. దేశ ప్రధానిపై మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించారని, అంతేకాకుండా ప్రధాని మోడిని పాకిస్తాన్ కు చెందిన ఇమ్రాన్ ఖాన్ ఒడిలో కూర్చున్నట్లు అవమానకరమైన రీతిలో



హావాబావాలు చేస్తూ, ఇటీవల జరిగిన పాకిస్తాన్ యుద్ధ విమానాలపై కూలిన విమానాలు మోడీ ఏరుకొని తీసుకు వెళుతున్నట్లుగా దృశ్యాలను పోస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రధానిని, దేశ ఫౌరుల మనోభావాలకు భంగం కలిగించే రీతిలో ఉన్న పోస్టును తొలగించాలని కోరారు. ప్రధానిపై ఫేక్ పోస్టు చేసిన కల్వ సుజాతపై చర్యలు తీసుకోవాలని , దేశద్రోహం కేసు నమోదు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ ఉన్నత నాయకులు కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దేశం దేశం కోసం సైన్యం.. సైన్యం కోసం మనం.

## తాండూరు లో తిరంగా యాత్ర నిర్వహణ సమితి ఆధ్వర్యంలో తిరంగాయాత్ర భారీ ర్యాలీ. -మాజీ సైనికులకు సన్మానం







**వికారాబాద్ జిల్లా 24 మే (రిపబ్లిక్ న్యూస్)**

పాకిస్తాన్ ఉగ్రవాదం పై భారత సైన్యం చేసిన ఆపరేషన్ సిందూర్ విజయదుందిమీ మ్రోగించడంతో , మన సైనికుల ఆత్మవిశ్వాసం ధైర్య సాహసాలకు దేశమంతా జై జై లు పలుకుతుంది. ఈ సందర్భంగా దేశం మొత్తం త్రివిధ దళాల సేవలకు ఆపరేషన్ సిందూర్ విజయం పట్ల తిరంగా ర్యాలీని నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం లోపట్టణ కేంద్రంలో తిరంగా యాత్ర నిర్వహణ సమితి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా కుల సంఘ నాయకులు తదితరులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. తాండూర్ పట్టణ గంజి నుంచి పురవీధుల గుండా భారీగా 75 అడుగుల త్రివర్ణ పతాకాన్ని యువకులు ర్యాలీ తీశారు. అదేవిధంగా ప్రధాన ఇందిరా చౌక్ ప్రాంగణంలో వందేమాతరం, జాతీయ గీతాలను ఆలపిస్తూ మాజీ సైనికులను సన్మానించారు. ఇందులో భారీ ఎత్తున యువకులు ప్రజాసంఘ నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఉగ్రవాద పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధుర్ విజయ దుందుభి మోగించిందని అన్నారు, దేశం కోసం సైన్యం.. సైన్యం కోసం మనం.. అని నిదానంతో ప్రతి ఇంటిలో నుంచి సైన్యాన్ని తయారు



చేసే విధంగా ముందుండాలని అన్నారు. దేశ సరిహద్దు లో పోరాడే వీర సైనికుల ఆత్మవిశ్వాసం పొందే విధంగా ప్రతి పౌరుడు ఉండాలని అన్నారు.

# నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు

# టిడిపి ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి

## అదనపు ఎస్పీకి పిర్యాదు చేసినచైర్మన్ బోయ గిరిజమ్మ, అనంత,,తలారి రంగయ్య

**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం, మే 24 :**

తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించిన టీడీపీ ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్, ఇతర నాయకులపై చర్యలు తీసుకోవాలని జిల్లా చైర్‌పర్సన్ గిరిజమ్మ కోరారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, సాకే శైలజానాథ్,తలారి రంగయ్య, వెన్నపూస రవీంద్రారెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్న, మేయర్ మహమ్మద్ వసీం, జెడ్పీటీసీలు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి శనివారం అడిషనల్ ఎస్పీ రమణ మూర్తికి ఫిర్యాదు చేశారు. అనంతరం జిల్లా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు అనుమతి లేకుండా నా వ్యక్తిగత చాంబర్ లోకి వెళ్లి దురుసుగా ప్రవర్తించారు. వాస్తవానికి ప్రస్తుత ముఖ్యమంత్రి ఫొటోతో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన నాకు జెడ్పీ చైర్మన్‌గా అవకాశం కల్పించిన మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతగా ఆయన ఫోటోను నా వ్యక్తిగత చాంబర్ లో పెట్టుకున్నా. ఒక వేళ జగన్ ఫొటో ఉండకూడదని మాకు వాళ్లు చెప్పింటే మా నాయకులతో చర్చించి నిర్ణయం తెలియజేసేవాళ్లం. అలా కాకుండా అనుమతి లేకుండా నా ఛాంబర్‌లోకి వెళ్లి దురుసుగా ప్రవర్తించారు. ఒక బీసీ మహిళ జెడ్పీ చైర్మన్‌గా ఉందన్న విచక్షణ లేకుండా జ్ఞానాన్ని మరచి నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. ప్రజాస్వామ్యంలో గౌరవంగా ఉన్న నాకు అవమానం జరిగేలా ప్రవర్తించడం బాధాకరం. ఈ విషయంలో జెడ్పీ అధికారులకు ఎలాంటి సంబంధం లేదు. కానీ జెడ్పీ సీఈఓను రెడ్డి అంటూ సామాజిక వర్గాన్ని దూషిస్తూ మాట్లాడి కక్షసాధింపు ధోరణిలో ఫొటోలు తీయించడం బాధాకరం. జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జిల్లాలో నెలకొన్న సమస్యలపై చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఎమ్మెల్యేలు వాటిపై దృష్టి పెట్టాలి. ఉమ్మడి జిల్లా పరిషత్‌లో తొలి బీసీ మహిళా చైర్‌పర్సన్‌గా ఉన్న నాకే ప్రొటెక్షన్ లేకుండా అవమాన పరిచారు. ఇక సామాన్యుల పరిస్థితి ఎంటి? చంద్రబాబు, కూటమి ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టండి. జిల్లాలో రైతాంగం అకాల వర్షాలతో నష్టపోయారు. రైతులకు ఏ పథకం అందించలేదు. మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని సక్రమంగా పరిపాలన చేయండి. ఎక్కడో అట్టడుగున ఉన్న బోయ సామాజిక వర్గానికి చెందిన నన్ను గుర్తించి జగన్‌మోహన్‌రెడ్డి పదవులు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఉన్న



నాయకులకు ఏం గుర్తింపు ఇచ్చారు? బీసీ మహిళలు రాజకీయంగా ఎదగకూడదని అనుకుంటున్నారా? రాయదుర్గం, గుంతకల్లు ఎమ్మెల్యేలు బీసీ సామాజిక వర్గానికి చెందిన వాళ్లే. బీసీలపై మీకు గౌరవం ఉంటే వాళ్లకు మంత్రి పదవులు ఇవ్వండి. మా జగనన్న గుర్తించడం వల్లే గతంలో గుమ్మనూరు జయరాంకు మంత్రి పదవి ఇచ్చారు. ఈ రోజు మమ్మల్ని గౌరవించారు కనుకే మేం జగనన్న ఫొటోను మా వ్యక్తిగత చాంబర్‌లో పెట్టుకున్నాం. బీసీ మహిళ చైర్మన్‌గా ఉందని మీరు ఓర్వలేకపోతున్నారు. మీ బెదిరింపులకు మేం భయపడం. భవిష్యత్‌లో జిల్లా పరిషత్ చైర్మన్‌గా నాతో పాటు జెడ్పీటీసీలకు, జెడ్పీ అధికారులకు ప్రొటెక్షన్ కల్పించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన కోరారు.

### పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారు

వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జెడ్పీ సమావేశం జరిగే సమయంలో ముగ్గురు ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎంఎస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్, ఇతరులు కలిసి జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ చాంబర్‌లోకి ప్రవేశించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోను ఎలా పెడతారంటూ దుర్భాషలాడారు. వ్యక్తిగతంగా జిల్లా పరిషత్ చైర్మన్‌ను కించపరిచారు. వారిపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీని కోరామన్నారు ప్రజాస్వామ్యంలో ఇది చాలా దురదృష్టకరం. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ లేవు. స్థానిక సంస్థలనేవి ఇండిపెండెంట్ బాడీలు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఇండిపెండెంట్ బాడీలు. అక్కడ ముఖ్యమంత్రి ఫొటోలే ఉండాలి.. ఇతరుల ఫొటోలు ఉండకూడదన్న నిబంధన ఎక్కడా లేదు. చైర్మన్ హెూదాలో కేటాయించిన గదిలో ఎవరి ఫొటోలు ఉండాలి? ఎవరివి ఉండకూడదు అనే రూల్స్ లేవు. జెడ్పీ సమావేశం జరుగుతుండగానే మధ్యలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఇతర వ్యక్తులను తీసుకెళ్లి జెడ్పీ మహిళా చైర్‌పర్సన్‌ను కించపరిచేలా వ్యవహరించారు. ఎమ్మెల్యేలు తమ కాలర్స్‌కు వైర్‌లెస్ మైక్‌లు పెట్టుకుని పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారు. శాసన సభ్యులు జిల్లా పరిషత్‌లో అధికార మెంబర్లు కాదు. ఎంపీలు, ఎమ్మెల్యేలు గౌరవ సభ్యులు మాత్రమే. వారికి ఓటు హక్కు కూడా లేదు. ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఆమె ఎన్నికల కాలేదు. కేవలం జెడ్పీటీసీలతోనే ఎన్నికయ్యారు. ఇప్పటికీ మా పార్టీకే జిల్లా పరిషత్‌లో మెజార్టీ ఉంది. జిల్లా పరిషత్ లో కాకుండా నగర కార్పొరేషన్‌లో కూడా ఇలాంటి చర్యలకే పాల్పడ్డారు. వెంటనే బాధ్యుల పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో ఇప్పటికీ వైసీపీ అధికారంలో ఉంది. టిడిపి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్కడక్కడా దించారు. కొన్ని చోట్ల దించాలని ప్రయత్నించారు. అందులోనూ వాళ్లు వైఫల్యం చెందారు. ఇక చేతగాక జెడ్పీ చైర్మన్ సక్రమంగా విధులను నిర్వర్తించకుండా చూడాలని చేశారు. జెడ్పీ చైర్మన్‌తో సహా జెడ్పీటీసీలను భయభ్రాంతులను చేయాలనే కుట్ర రాష్ట్రంలో జరుగుతోందన్నారు. చైర్మన్ పర్మిషన్ లేకుండా ఆమె వ్యక్తిగత చాంబర్‌లోకి వెళ్లిన ముగ్గురు ఎమ్మెల్యేలతో పాటు వీడియోలో ఉన్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

### చైర్మన్ పదవిని జీర్ణించుకో లేనందువల్లే

వైసిపి మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ చైర్మన్ పదవిని జీర్ణించుకో లేనందువల్లే టిడిపి ముగ్గురు ఎమ్మెల్యేలు చైర్మన్ ఛాంబర్ లోకి వెళ్లి భాషా పదజాలంతో దురుసుగా ప్రవర్తించారన్నారు.ముగ్గురు కొత్త శాసన సభ్యులు ఏం నేర్చుకున్నారు? వాళ్లకు ఏం ఎక్కువైందో నాకు అర్థం కావడం లేదన్నారు. డబ్బు ఎక్కువైందో.. అదృష్టం ఎక్కువైందో..! ఎవరైతే అనుభవజ్ఞులైన ఎమ్మెల్యేలు ఉన్నారో వాళ్లు కొత్తవాళ్లకు భాషా పదజాలం,వ్యవహరించే తీరును నేర్పించాలన్నారు. వాళ్లు వాడిన భాష, ప్రవర్తించిన తీరును చూస్తుంటే బోయ గిరిజమ్మ చైర్మన్ పదవిని వారు జీర్ణించుకోలేనట్టే ఉందన్నారు అనుమతి లేనిదే చైర్మన్ ఆఫీస్ లోకే మీరు ఎలా వెళ్తారన్నారు. టిడిపి ఎమ్మెల్యేల పై కేసు నమోదు చేసి అదనపు ఎస్పీ చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పురావృతం కాకుండాచూడాలన్నారు.మాకు ప్రతీదీ రాజకీయం చేయాలని లేదు. కానీ, గౌరవాన్ని కాపాడుకోవడం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వసీం, వెన్నపూస రవీంద్రారెడ్డి, ఎస్సీ సెల్ ప్రతినిధి పెన్నోబులేసు,, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ భవనం ఎక్కడ.?

## ముగ్గువేశారు మరిచిపోయారు



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (రిపబ్లిక్ న్యూస్):** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని వర్త మన్నూర్ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రానికి శాశ్వత భవనం లేక ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా దాదాపు అంగన్వాడీ కేంద్రం గ్రామంలో 10 సం రాల నుండి శితిలావస్థ లోనే ఉంది అక్కడ అధికారులు ముగ్గు వేసి మరచిపోయారు అక్కడ ఎలాంటి అభివృద్ధి లేక కాళీ స్థలం మాత్రం కనిపిస్తుంది చిన్న పిల్లలు వారి బాల్యం నాటి నుండి చదువు కోవాలన్నా వారి ఆశలు ఆడి ఆశలు గానే వున్నాయి తల్లి తండ్రులు వారి పిల్లల లను పంపాలంటే ఇబ్బంది గ మరుతుంది అంగన్వాడీ భవనం లేక ఆయల ఇంటి వద్ద మరియు గ్రామపంచాయతీ భవనం లోనే అంగన్‌వాడీని కొనసాగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అదికూడా శిథిలావస్థకు చేరిందని చెత్త కుప్పగా మారింది తెలియని పరిస్థితి పై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుని వెల్లినా ఎటువంటి స్పందన లేదన్నారు. పిల్లలను పంపడానికి తల్లిదండ్రులు బయపడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు శాశ్వత భవనం నిర్మించాలని కోరుతున్నారు.

# ఆల్‌ఇండియా సైనిక్ స్కూల్ పరీక్షలో నాలుగో ర్యాంకు సాధించిన హనీష్ రెడ్డి

## అభినందించి సత్కరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి






**వికారాబాద్ జిల్లా 24 మే (రిపబ్లిక్ న్యూస్)**

ఇటీవల జరిగిన ఆలిండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో నాలుగవ ర్యాంకు సాధించిన కందనెల్లి గ్రామానికి చెందిన హనీష్ రెడ్డి విద్యార్థిని అభినందించి సత్కరించారు.

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామానికి చెందిన టోపాజీ హనీష్ రెడ్డి అనే విద్యార్థి రేయాన్స్ సైనిక స్కూల్‌లో విద్యాభ్యాసం చేస్తున్నడు హనీష్, తాజాగా జరిగిన ఆలిండియా సైనిక్ స్కూల్ పరీక్షలో నాలుగో ర్యాంక్ సాధించి సత్తా చాటాడు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి హనీష్ రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి విద్యార్థిని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని లో విద్యార్థులలో దాగి ఉన్న అణిముత్యాల ప్రతిభకు ఇది నిదర్శనం అనిఅన్నారు .హనీష్ రెడ్డి సాధించిన ఘనత తాండూర్‌కు మాత్రమే కాకుండా, మొత్తం తెలంగాణకు గర్వకారణం అని, ఇటువంటి విద్యార్థులు భవిష్యత్ భారతదేశానికి ఆస్తి అన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తాడనే నమ్మకం ఉందిఅని తెలిపారు. హనీష్ కఠిన శ్రమ, కుటుంబ సహకారం, బోధన సంస్థల మార్గనిర్దేశనం వల్లే ఈ ర్యాంకు సాధ్యమైందాని అన్నారు.

# విజయ విద్యాలయ భవనాన్ని కూల్చి వెయ్యవద్దు

## మున్సిపల్, రెవెన్యూ శాఖ కు కోర్టు ఆదేశం



**వికారాబాద్ జిల్లా 24మే (రిపబ్లిక్ న్యూస్):**వివాదాస్పదంగా ఉన్న విజయ విద్యాలయ ఉన్నత పాఠశాల భవనాన్ని కూల్చి వేయకుండా యధాస్థితి గా ఉంచాలని హైకోర్టు సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులకు ఉత్తర్వులను జారీ చేసింది. భవనాన్ని కూల్చి వేయాలని సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులు ఇచ్చిన నోటీసు ఆధారంగా విజయ విద్యాలయ హై స్కూల్ కమిటీ అధ్యక్షులు సాయి రెడ్డి ,కార్యదర్శి సత్యనారాయణ కరస్పాండెంట్ కర్ణం పురుషోత్తం రావు, కోశాధికారి జనార్దన్ రెడ్డి , ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు దీంతో న్యాయస్థానం వాదనలు విన్న అనంతరం ప్రస్తుతం ఉన్న విజయ విద్యాలయ ఉన్నత పాఠశాల నిరంతర కార్యక్రమాలను కొనసాగించాలని భవనాన్ని కూల్చారాదని సంబంధిత ప్రభుత్వ మున్సిపల్ రెవెన్యూ శాఖ అధికారులకు ఆర్డర్ ను అందజేసింది. వివాదాస్పదంగా ఉన్న భవనాన్ని నిరంతర కార్యక్రమాల కొనసాగించే దానికి చట్టపరమైన స్పష్టత ఉందని పాఠశాల భవనం యధాస్థితిగా కొనసాగించాలని అధికారులను ఆదేశించింది విచారణ పూర్తి అయిన తర్వాత కోర్టు ఆదేశాల కనుగుణంగా నడుచుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని విజయ విద్యాలయ కమిటీ సభ్యులు ప్రకటనలో తెలియజేశారు

# జూన్ 1 నుంచి థియేటర్ల బంద్ లేదు

**• కావాలనే కొందరు తప్పుడు ప్రచారం**



జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లోసినిమా థియేటర్ల బంద్ ఏమీ లేదని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రకటించింది. థియేటర్లకు కూడా పర్సంటేజీ విధానం అమలు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో శనివారం ఫిల్మ్ ఛాంబర్‌లో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం సమావేశానికి సంబంధించిన వివరాలను ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ వెల్లడించారు. థియేటర్ల బంద్ అనేది తప్పుగా చిత్రీకరించారు. చర్చలు జరగకపోతే, జూన్ 1వ తేదీ నుంచి అలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందన్నది మాత్రమే నిజం. కానీ, అందరూ థియేటర్లు మూసి వేస్తారన్న సమాచారాన్నే ప్రచారం చేశారు. ప్రస్తుతం అలాంటిదేమీ లేదు. కేవలం ఒక్క సినిమాను దృష్టిలో పెట్టుకుని థియేటర్‌లను బంద్ చేస్తున్నామనడం సరికాదు. కొన్ని వార్తలు బిజినెస్‌ను దెబ్బతీస్తాయి. చిత్ర పరిశ్రమలో వంద సమస్యలు ఉన్నాయి. అన్నీ ఒకదానితో ఒకటి కనెక్ట్ అయి ఉన్నాయి. వాటిని ఒక్కొక్కటీ పరిష్కరించుకుంటూ రావాలి. థియేటర్ల పర్సంటేజీ విషయమై కొన్నేళ్లుగా ఎలాంటి చర్చ జరగలేదు. ప్రస్తుతం జరుగుతోంది. తర్వాత రోడ్ మ్యాప్ ఏంటనేది నిర్ణయిస్తాం. మూడు సెక్టార్ల నుంచి కమిటీ- వేస్తున్నాం. నిర్ణీత సమయంలోగా సమస్యలు పరిష్కరించుకుంటాం. ఈనెల 30న జరిగే సమావే శంలో కమిటీ ఎవరనేది నిర్ణయిస్తాం అని వివరిం చారు. అయితే థియేటర్ల బంద్ ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్, దాని ప్రతినిధుల నుంచి వచ్చే సమాచారమే అధీకృతం. దానికి మేము సమాధానాలు చెబుతాం. ఫిల్మ్ ఛాంబర్‌లో ఏం జరుగుతుందో తెలుసుకోకుండా రాయడం సరికాదన్నారు. . ఏపీ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి ఇండస్ట్రీలోని సమస్యలను వివరిస్తామని ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ అన్నారు.



# ప్రభాస్ ..సో కూల్ మ్యాన్

**• మాళవిక ఆసక్తికర వ్యాఖ్యలు**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి మాళవిక షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె చేసిన కామెంట్లు- ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వీరిద్దరూ కలిసి ది రాజాసాబ్ మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ గురించి బయట విని నిజంగా అతను చాలా సైలెంట్ గా ఉంటాడేమో.. ఎలా మాట్లాడాలి అనుకుంటూఉన్నాను. కానీ నా అంచనాలు పూర్తిగా ఫెయిల్ అయింది. ఎందుకంటే ప్రభాస్ చాలా సింపుల్ గా అందరికీ సరదాగా ఉంటారు. అంత పెద్ద స్టార్ అయినా సరే ఎలాంటి ప్రౌడ్ ఉండదు. అందరితో కలిసి సరదాగా మాట్లాడుతూ కనిపిస్తారు. ఆయన సెట్ లో ఉన్నంత సేపు సందడిగా ఉంటుంది. అస్సలు బోర్ కొట్టదు. జోక్స్ వేసి నవ్విస్తారు. ఎలాంటి వారిని అయినా ఒకే విధంగా పలకరిస్తారు’ అంటూ చెప్పుకొచ్చింది మాళవిక. త్వరలోనే రాజాసాబ్ టీజర్ రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటూ తెలిపింది. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఫస్ట్ -టైమ్ ఇందులో ప్రభాస్ హార్రర్ సినిమాలో కనిపిస్తున్నారు. రీసెంట్ గానే డబ్బింగ్ వర్క్ స్టార్ట్ అయింది. త్వరలోనే టీ-జర్ వస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే హాలిడే ట్రిప్ నుంచి ప్రభాస్ ఇంటికి వచ్చిన సంగతి తెలిసిందే. వచ్చిన వెంటనే రాజాసాబ్ పనుల్లో బిజీగా గడుపుతున్నాడు.



# విజయ్ రౌడీ జనార్ధన్‌లో కీర్తి సురేశ్

మహానటి’ చిత్రంతో జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంచుకున్న కీర్తి సడెన్‌గా, తన పాత్రల ఎంపిక విషయంలో రూట్ మార్చింది. తన ’వెర్షన్ 2.0’ ని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నట్టు- తెలుస్తోంది. ఈ మార్పుకు నిదర్శనం విజయ్ దేవరకొండతో ఆమె నటించబోయే సినిమా ’రౌడీ జనార్దన్’ అని చెప్పాలి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న ఈ ’రౌడీ జనార్దన్’ చిత్రంలో కీర్తి సురేష్ రొమాంటిక్ పాత్రలో కనిపించబోతుంది. అంతే కాదు ఈ చిత్రంలో విజయ్ దేవరకొండతో లిప్ లాక్ సన్నివేశాలు కూడా ఉండవచ్చని పుకార్లు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు కీర్తి సురేష్ ఏ హీరోతో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించలేదు. ’సర్కారు వారి పాట’ చిత్రంలో మహేష్ బాబుతో రొమాంటిక్ సన్నివేశాలు ఉన్నప్పటికీ లిప్ లాక్ మాత్రం లేదు. మరి, ’రౌడీ జనార్దన్’ లో మాత్రం ఇది నిజం కావచ్చని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ప్రజంట్ కీర్తి ఐడియాలజీ మొత్తం చేంజ్ అయ్యింది.. తన కెరీర్‌లో ప్రయోగాలు చేయడానికి వెనుకాడటం లేదు. నెట్‌ఫ్లిక్స్ కోసం ’అక్క’ అనే వెబ్ సిరీస్‌లో బోల్డ్‌గా నటించబోతున్నట్లు తెలుస్తుంది. పాత పద్ధతిలో వెళితే పని అవ్వదని గ్రహించిన ఈ అమ్మడు రూట్ మార్చినట్లు- తెలుస్తుంది.

# ప్రశాంత్ వర్మను ఆడేసుకుంటున్న నెటిజన్లు

డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ’హను మాన్’ సినిమాతో సంచలనం సృష్టించాడు. దీంతో వర్మ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. టాలీవుడ్ లో మాత్రమే కాదు.. బాలీవుడ్ కూడా అతని టాలెంట్ గుర్తించింది. అయితే తన డైరెక్షన్‌లో ఎనౌన్స్ చేసిన అధీర, జై హనుమాన్ ఎంత వరకు వచ్చాయో అప్డేట్ లేదు. కథ అందించిన ’మహాకాళి’ కి హీరోయిన్ ఫిక్స్ కాలేదు. ప్రభాస్‌తో మూవీ అంటూ వార్తలొచ్చాయి.. ఉందో లేదో కూడా తెలియదు. మరీ హనుమాన్ డైరెక్టర్ ఏం చేస్తున్నట్లు-..? జై హనుమాన్, అధీరా ఈ రెండు సినిమాలకు కనీసం హీరో ఎవరో ఆడియన్స్‌కు తెలుసు. కానీ ఈ లేడీ ఓరియెం-టె-డ్ ప్రాజెక్ట్ ’మహాకాళి’ లో ఫిమేల్ లీడ్ ఎవరో తెలియదు. ఇక హనుమాన్ జయంతి రోజున, జై హనుమాన్ మూవీ అప్డేట్ ఇస్తాడేమో, అనుకుని చూస్తున్న ఆడియన్స్‌కు పెద్ద షాక్ ఇచ్చాడు ప్రశాంత్. మూవీలకు కామ పెట్టి పీవీసీయు అనే క్లాతింగ్ వెబ్ సైట్ స్టార్ట్ చేశారు. ఇక ఈ ఎనౌన్స్ మెంట్ చూసిన మూవీ లవర్స్‌కు కోపం కట్టలు తెంచుకుంది .దీంతో నెటిజన్లు మండిపడుతున్నారు.






# బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ కన్నుమూత

**• సంతాపం తెలిపిన జూనియర్ ఎన్టీఆర్ తదితరులు**

బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ (54) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన ముంబయిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారని కుటుంబసభ్యులు, సన్నిహితులు ఈ విషయాన్ని తెలియజేశారు. ముకుల్ దేవ్ మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందంటూ సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ముకుల్ దేవ్‌తో ఉన్న అనుబంధాన్ని టాలీవుడ్ హీరో ఎన్టీఆర్ గుర్తుచేసుకున్నారు. ముకుల్ మరణించడం బాధాకరం.’అదుర్స్’లో ఆయనతోపాటు- వర్క్ చేసినప్పుడు ఆయన నిబద్ధత తెలిసింది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా అని ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. ముకుల్‌ను గుర్తుచేసుకుంటూ బాలీవుడ్ ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. ఆయన ఇక లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నట్లు- మనోజ్ బాజ్‌పాయ్ విచారం వ్యక్తం చేశారు. గొప్ప కళాకారుడని.. కాలం ఆయన్ని త్వరగా తీసుకెళ్లిపోయిందన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ముకుల్ ఆత్మకు శాంతి చేకూరాలని సోనూసూద్ పోస్ట్ పెట్టారు. ’సింహాద్రి’, ’సీతయ్య’, ’మాస్’ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన నటుడు రాహుల్ దేవ్ సోదరుడే ముకుల్. సీరియల్ నటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టిన ముకుల్ పలు హిందీ సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ’దస్తక్’తో నటుడిగా వెండితెరకు పరిచమైన ఆయన బాలీవుడ్‌లోనే కాకుండా తెలుగు, పంజాబీ, కన్నడ చిత్రాల్లోనూ నటించారు. రవితేజ హీరోగా నటించిన ’కృష్ణ’తో విలన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ సినిమా తర్వాత ’కేడి’, ’అదుర్స్’, ’సిద్ధం’, ’మనీ మనీ మోర్ మనీ’, ’నిప్పు’, ’భాయ్’ చిత్రాల్లో నటించారు. 2022లో విడుదలైన ’అంత్ ది ఎండ్’ తర్వాత ఆయన సినిమాల్లో కనిపించలేదు.

# సినిమాహాళ్ల బంద్ నిర్ణయం తప్పు

**• పవన్ సినిమాకు ముందే ఎందుకీ దురాలోచన**

**• మండిపడ్డ మంత్రి కందుల దుర్గేశ్**

జూన్ 1వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయంపై విచారణ చేపట్టాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రికందుల దుర్గేష్ ఆదేశించారు. అసలు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సినిమా రిలీజ్ సమయంలోనే ఇలాంటి నిర్ణయం ఎందుకు అని ప్రశ్నించారు. . హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఎందుకు నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమే విచారణ అన్నారు.. ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేసినట్లు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయకుండా ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమేనని అని.. సినిమా ఇండస్ట్రీకి సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సినిమా రంగానికి సంబంధించిన ఏ సమస్యనైనా సానుకూలంగా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించకుండా జూన్ 1 నుండి థియేటర్లు మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని హితవుచెప్పారు.. సినిమా రంగానికి సంబంధించి ఒక కొత్త పాలసీను కూడా తీసుకురాబోతున్నాం అని వెల్లడించారు.. సినీ పరిశ్రమనికి ప్రభుత్వం తరఫునుంచి పూర్తి సహకారం ఉంది... పర్సంటేజ్ పెంచాలని ఎగ్జిక్యూటర్స్ అడుగుతున్నారనేది తెలిసిందన్నారు. ఏపీ, తెలంగాణలో థియేటర్స్ అన్ని లీజుకు తీసుకొని నడుపుతున్నారు... హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు ఈ వాతావరణం ఎందుకు వచ్చిందని చాలామంది అడుగుతున్నారని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.. ఎంక్వయిరీ మొదలైంది. ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్, ప్రొడ్యూసర్స్.. సంపూర్ణంగా వారికీ ఉపయోగపడే వాతావరణాన్ని ఇవ్వడానికి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సముఖంగా ఉన్నారు.. సినిమా రేట్ల విషయంలో కూడా ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎన్టీవీకి వెల్లడించారు.



# విద్య వలననే విలువ : జిల్లా విద్యాశాఖ అధికారి.



**నంద్యాల మే 24( రిపబ్లిక్ న్యూస్) :**
విద్య ద్వారానే మనిషికి విలువ గౌరవం లభిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి పి జనార్దన్ రెడ్డి అన్నారు. స్థానిక ఎస్.పి.జి.హై స్కూల్లో మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభా పురస్కార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎం. చింతామణి రిటైర్డ్ ఐ.ఆర్.ఎస్.ఆఫీసర్ లక్కభూషణం,ఎస్పీజీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవలత గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి,ఇంటర్మీడియట్ లలో అత్యధిక మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ అభినందన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి విద్య ద్వారానే విలువ లభిస్తుందని తెలిపారు.విద్య అనేది వివేకాన్ని పెంచుతుందని అంతేకాకుండా జీవన మనుగడను నేర్పిస్తుందని పేర్కొన్నారు. డబ్బు వలన కొంత మర్యాద రావచ్చును గాని విద్య వలన కులమతాలకు అతీతంగా గౌరవాన్ని పొందవచ్చు అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులను గౌరవించాలని అదేవిధంగా తల్లిదండ్రులు కూడా విద్యార్థులను ప్రతి విషయంలో వెన్నంటి ఉండి ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘాలు పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాంతిరాం హాస్పిటల్ మానసిక వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నిరాశకు నిస్రుహాలకు గురి కాకూడదన్నారు. జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా వ్యసనాలకు అలవాటు పడకుండా, ఓటమి చెందినప్పుడు కృంగిపోకుండా, తమ అనుకున్న లక్ష్యాల వైపుకు గమ్యాల వైపుకు నడవాలన్నారు.జీవితంలో ఆటో పోట్లు సహజమన్నారు. యవనములో ఉన్న విద్యార్థులు బెట్టింగులకు, ఇంస్టాగ్రాములకు,సెల్ ఫోన్ కు బానిసలు అయ్యారని ఇది సమాజానికి ప్రమాదకరమని తెలిపారు. లక్ష్యసాధనకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చింతామణి , ఎస్ పి జి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవలత గారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపుగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుబ్బన్న జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఆర్థిక కార్యదర్శి గుడిపల్లి సుజిత్ ఆనంద్ సుకుమార్, జిల్లా నాయకులు మద్దయ్య, వెంకటేశ్వర్లు, ఓబయ్య, నాగరాజు నాగార్జున రాజు వీరేష్ చెన్నయ్య, ప్రేమ్ కాంత్ బాబు, లక్క భాస్కర్, లక్క సుధాకర్,దారా సుధాకర్, నారాయణ, ప్రతాప్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, మే, 24, రిపబ్లిక్ న్యూస్:-**
జిల్లాలో మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి జరపాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో మలవిసర్జన రహిత గ్రామాలు, పారిశుద్ధ్యం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, డిపిఓ శివారెడ్డి, డిపిఆర్సి కోఆర్డినేటర్ మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఓడిఎఫ్ ప్లస్ కింద చేపట్టి పెండింగ్లో ఉన్న 62 గ్రామాలను మల్ల విసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై సర్వే చేయించి వాటి వినియోగానికి చర్యలు తీసుకునేలా ఈఓఆర్డిలు, ఎంపిడిఓలకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రతి కుటుంబం నిర్మించుకున్న మరుగుదొడ్డిని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ట్యాంకుల పరిశుభ్రత, క్లోరినేట్ చేసిన తాగునీటి సరఫరా, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై సమీక్షించి ఎప్పటికప్పుడు పిఆర్ వన్ యాప్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను తొలగించడంతోపాటు గ్రామాల్లో ఉన్న చెత్తకుప్పలను పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత ఇంకుడు గుంతలు, ప్రభుత్వ/ప్రైవేటు సంస్థల ఆవరణలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలతో పాటు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ల వివరాలు సేకరించడంతో పాటు వాటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నెల మూడో శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో అన్ని వ్యాధుల వ్యాప్తికి పరిసరాల అపరిశుభ్రత కారణమని వీటి నివారణకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ ముమ్మర పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# జిల్లాలో గిరిజనులకు దర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ - 2025 పక్కాగా అమలవ్వాలి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేయాలి**
**జూన్ 15 నుంచి 30 వరకు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల ప్రతినిధి, మే 24, రిపబ్లిక్ న్యూస్ :-**
గిరిజన ప్రాంతాలలో గిరిజనుల అభ్యున్నతికి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ – 2025 పథకాన్ని పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశిస్తూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే ఈ కార్యక్రమం పై గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృత ప్రచార అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ పథకం ద్వారా గిరిజన ప్రాంత సముదాయాల్లో సురక్షిత గృహనిర్మాణం, శుభ్రమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్యం, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, పోషకాహారానికి మెరుగైన ప్రాప్యత, విద్యుత్ సరఫరా, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగ ప్రచారం, రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ వంటి రంగాలపై విస్తృత పరిషత్ విస్తృత ప్రచారం కల్పిస్తూ సంబంధిత అంశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే సందర్భంలో జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్ మరియు జన్ ధన్ అకౌంట్లను తప్పనిసరిగా ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఎంపీడీవోలను, ఎమ్మార్వో తదితరులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా గిరిజన ప్రాంతాల్లో సామాజిక–ఆర్థిక అభివృద్ధికి చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నందీశ్వర స్వామికి ప్రదోష కాల విశేషాభిషేకం

**- సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా పూజలు - నందీశ్వర అభిషేకాన్ని తిలకించిన వేలాది భక్తులు**







**మహానంది, మే 24,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో కొలువైన శ్రీ నందీశ్వర స్వామి వారికి వైశాఖ వాళ్ళది బహుళ త్రయోదశి పురస్కరించుకొని శనివారం ప్రదోష కాలంలో అభిషేక పూజలు నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, సుబ్బారెడ్డి, అర్చకులు రఘుశర్మ, అర్చకులు ముందుగా పీఠార్చన, ద్రవ్య పూజలు జరిపారు. అనంతరం నందీశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాలతో, గంధం, చందనం, పంచామృతం, గంగాజలం, సుగంధ పరిమళ ద్రవ్యాలతో పాటు జలాభిషేకం, పాలాభిషేకం, సుగంధ ద్రవ్యాభిషేకం పూజలు జరిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆర్జిత సేవా టికెట్ల ద్వారా నందీశ్వర అభిషేకం పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన వేలాది మంది భక్తులు భక్తులు నందీశ్వర అభిషేకం తిలకించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

# ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహించిన ఐదు మంది అరెస్ట్...

**రూ.2,06,000 స్వాధీనం -ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్**



**నంద్యాల క్రైం, మే 24, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా పరిధిలోని ఆళ్లగడ్డ సబ్ డివిజన్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారి పై నిఘా దాడులు నిర్వహిస్తూ ఉంచడం జరిగింది. ఈ సందర్భంగా చాగలమర్రి టౌన్ నందు ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహించే వారిని పట్టుకున్న చాగలమర్రి పోలీసులు

చాగలమర్రి నుండి మల్లెవేములకు వెళ్ళు దారిలో ఫ్లై ఓవర్ ప్రక్కన ఉన్న బహిరంగ ప్రదేశములో ఐదుగురు వ్యక్తులు శనివారం రాయల్ చాలంజర్స్ బెంగళూరు వర్సెస్ సన్ రైసర్స్ హైదరాబాద్ మధ్య జరుగుతున్న ఐపిఎల్ మ్యాచ్‌లో బెట్టింగ్ ఆడుతూ ఉండగా రాబడిన సమాచారం మేరకు ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్ ఉత్తర్వుల మేరకు ఆళ్లగడ్డ రూరల్ సిఐ పర్యవేక్షణ లో చాగలమర్రి ఎస్ఐ వారి సిబ్బంది సాయంత్రం 06.00 గంటలకు రైడ్ చేసి క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి నగదు రూ. 2,06,000/- పోలీసులు స్వాధీనము చేసుకోవడమైనది. గేమింగ్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్న చాగలమర్రి ఎస్ఐ, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందించడం జరిగింది.

# గో అక్రమ రవాణా హత్యలపై ఉన్న నిషేధ చట్టాన్ని అమలు జరపాలి.



**కర్నూలు, ప్రతినిధి మే 24(రిపబ్లిక్ న్యూస్)**
రాబోయే రోజుల్లో బక్రీద్ సందర్భంగా కర్నూల్ నగరంలోని జరగబోయే గో అక్రమ రవాణా హత్యలపై ఉన్న నిషేధ చట్టాన్ని అమలు జరపాలని నగరంలో ఉన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష కి, జిల్లా పోలీసు అధికారి ఎస్పీ కార్యాలయానికి, జిల్లా సబ్ డివిజన్ పోలీస్ అధికారి డిఎస్పీ కార్యాలయానికి, జిల్లా రవాణా శాఖ అధికారికి శాంత కుమారి, జిల్లా పశు వైద్య అధికారి వసంత కుమార్, జిల్లా ఆహార మరియు భద్రత అధికారి రాజగోపాల్, 1 టౌన్ సిఐ, 2 టౌన్ సిఐ, 3 టౌన్ సిఐ, 4 టౌన్ సిఐ, తాలూకా సిఐ, రూరల్ సిఐ, నగరంలో ఉన్న ఉన్నతాధికారులను కలిసి టిసి మద్దిలేటి విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు, ఈపూరి నాగరాజు జిల్లా కార్యదర్శి, బెస్త పరశురాముడు జిల్లా గోరక్ష ప్రముఖ్, గోవిందరాజులు జిల్లా ఉపాధ్యక్షులు, గూడూరు గిరిబాబు జిల్లా సహకారదర్శి, నీలి నరసింహ విభాగ్ విశేష సంపర్క ప్రముఖ, తిమ్మారెడ్డి, సాయినాథ్, కరణం సుధాకర్, రాజేంద్రప్రసాద్, చైతన్య విశ్వ హిందూ పరిషత్ బృందం గోవధ చట్టాలను కఠినంగా అమలు పరచాలని ఉన్నతాధికారులకు మెమొరాండం అందజేస్తూ కోరడమైనది.

# రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదక కార్యక్రమం తాత్కలిక రద్దు

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల క్రైం, 24, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల పోలీసు కార్యాలయంలో రేపు జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమము"ను కొన్ని అనివార్య కారణాలవల్ల తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా ఎస్పీ పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమమునకు రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం( జూన్ 2 వ తేది ) నుండి జిల్లా పోలీసు కార్యాలయంలో " పోలీసు పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమం" యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

ప్రజా రిపబ్లిక్ దిన పత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు,
శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com